రామయ్యకు స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం, ఫిబ్రవరి 18: భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రం అంతరాలయంలో మూలవరులకు అర్చకులు ఆదివారం 108 స్వర్ణ పుష్పాలతో అర్చన చేశారు. బేడా మండపంలో శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

మేడారం జాతరకు సెలవు కోసం కృషి

సన్మానం అందుకుంటున్న అరెం లచ్చుపటేల్

గుండాల, ఫిబ్రవరి 18: ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగే మేడారం జాతరకు సెలవు ప్రకటించేలా మంత్రి సీతక్కతో మాట్లాడి కృషి చేస్తానని మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చుపటేల్ అన్నారు. ఆదివారం మండలంలో యాపలగడ్డ వద్ద పగిడిద్దరాజు గద్దెల వద్ద అరెం వంశీయులు జరిపే పగిడిద్దరాజు జాతర గద్దెలను ఆయన సందర్శించారు. పూజారి సిద్దబోయిన స్వామి, తలపతి అరెం సత్యం, అరెం వంశీయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పెన్షనర్ల దినోత్సవం

పెన్షనర్లను సన్మానిస్తున్న అధికారులు

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలో రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ యూనియన్ బూర్గంపహాడ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు కేసుపాక రాములు, వీర లింగయ్య, షబ్బీరున్నీసాబేగం, అనసూయను, ఎస్‌బీఐ మేనేజర్ ప్రద్యుమ్న, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈజీఆర్ వెస్లీను సన్మానించారు. నాయకులు మోహమ్మద్ ఖాసీం, కేసుపాక రాములు, ఎంజె.విల్సన్, బి.సువర్ణరత్నం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిరప రైతులను మోసం చేస్తున్న వ్యాపారులు

చండ్రుగొండ, ఫిబ్రవరి 18 : నిత్యం గ్రామాల్లో మిరప రైతులను వ్యాపారులు మోసం చేస్తున్నారు. చండ్రుగొండ, జూలూరుపాడు, ఏన్కూరు, అన్నపురెడ్డిపల్లి, సుజాతనగర్, టేకులపల్లి, చుంచుపల్లి మండలాల్లో వ్యాపారులు దళారుల సహాయంతో నిబంధనలు పట్టించుకోకుండా మిరపకాయలు కొనుగోలు చేస్తున్నారు. అయితే కాంటాలను రిమోట్, ఇతర పద్ధతిలో వినియోగిస్తూ రైతులను తూకంలో మోసం చేస్తూ లక్షల రూపాయలు అర్జిస్తున్నారు. ఇటీవల చండ్రుగొండ మండలం బెండాలపాడు లో 8మంది రైతులను మోసం చేసిన తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన వ్యాపారులను స్థానిక రైతులు దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. ఇరువురు వ్యాపారులపై పోలీసు కేసు నమోదు చేశారు. అయినప్పటికీ ఇదతి ఆగడం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Kothagudem Branch Rep. by its Branch Manager it is stated that Smt. **Vanama Siva Laxmi,** W/o. Harinath, Aged : 39Years, **Occ :** House wife, **R/o.** H.No.1-2-182/1, East bazar,Ramnagar Old Palvoncha, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

Eastern portion of the RCC Building bearing H.No.1-2-182, with a plinth area of 338 Sq.Feet (676-338) in the house site of an extent of 150-89 Sq.yards (301-77-338) situated at Ramnagar, Old Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District SRO limits of Kothagudem bounded by :**EAST**: House of Sriram Chandraiah, **WEST:** House portion of H.No. 1-2-182 gifted to Gattu Veena Madhuri (Doc No.2253/23), **NORTH:** Municipal Road, **SOUTH**: House site of Smt. Paritala Satyaveni.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :18.02.2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Kothagudem Branch Rep. by its Branch Manager it is stated that **Kathi Satish Kumar,** S/o. Mogilaiah, Aged : 43Years, **Occ :** Business **R/o.** H.No.6-12-124/2, Safai Basthi, Kothagudem Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

A.C.Sheet roofed House with plinth area of 200 Sq. feet along with its house site of an extent of 134-04 Sq.yards in Sy.No. 142 relating to House bearing H.No. 6-12-124/2, Safai basthi Kothagudem municipality limits, Kothagudem Town and mandal, Bhadradri Kothagudem District bounded by : **EAST**: House of Sk. Hyder Khan, **WEST:** House of Nagaraju, **NORTH:** Municipal Road, **SOUTH**: Open Place

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :18.02.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **DHASYAM MEHER KRANTHI** CHANGED MY NAME AS **CHAGANTI MEHER KRANTHI** W/O. DHASYAM MADHU BABU R/O. Q.NO. ADE-58, C COLONY, KTPS, PALVANCHA-507115, BK DIST.
Kmm

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

PLOT FOR SALE

★Sunrise Infra హైదరాబాద్-విజయవాడ హైవే సూర్యాపేట DTCP & Rera అప్రూవ్డ్ ప్లాట్లు @ 6,500/- to 8,500/-. 80% బ్యాంక్ లోన్. Ph: 9912005950.
NT-138

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 18: మేడారం జాతరకు భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు సురక్షాబస్టాండ్ నందు ఆర్టీసీ డీఎం టి.స్వామితో కలిసి మేడారం జాతర ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగే అతిపెద్ద మేడారం జాతరకు మణుగూరు డిపో నుంచి 30 ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లకు వాసవీ, ఆర్యవైశ్య సంఘం, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తోగ్గూడెం మినీమేడారం జాతర భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు. చందా సంతోష్, పీరినాకి నవీన్, గొడిశాల రామనాథం, శివ, కృష్ణంరాజు, కేవీరావు, పుచ్చకాయల శంకర్, వీరంకి వెంకట్రావు, గోరంట్ల కనకయ్య, గుడిపూడి కోటేశ్వరరావు, గాండ్ల సురేశ్, రాజేంద్రప్రసాద్, గాజుల పూర్ణచందర్ పాల్గొన్నారు.

ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు/టేకులపల్లి, ఫిబ్రవరి 18 : ఇల్లెందు, టేకులపల్లి నుంచి మేడారానికి మహిళల కోసం టీఎస్ ఆర్టీసీ నడుపుతున్న ఉచిత బస్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. వీటిని ఆయన ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, ఎంపీపీ నాగరత్నమ్మ, ఆర్టీసీ అధికారులు వెంకటేశ్వరరావు, రాణి తదితరులున్నారు.ఆర్టీసీ డీఎం బి.వెంకటేశ్వరరావు, ఎస్సై సైదా రవూఫ్, నర్సయ్య, భూమిక, కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

సారపాక, ఫిబ్రవరి 19: భద్రాచలం నేతాజీ ఆసుపత్రి, సహస్ర చిల్డ్రన్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం సారపాకలో నిర్వహించిన మెగా వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. శిబిరంలో 200 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. నిర్వాహకులు నర్సింహారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రముఖులు నర్సింహారెడ్డి, పత్తి వెంకటేశ్వరరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై రాము

పాల్వంచ, ఫిబ్రవరి 18: మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ వద్ద నవభారత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవభారత్ ప్రీమియర్ లీగ్(ఎన్‌పీఎల్ -1) క్రికెట్ టోర్నమెంట్‌ను పట్టణ ఎస్సై బాణాల రాము ఆదివారం ప్రారంభించారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపర్చారు. క్రీడలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని, మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. నిర్వాహకులు దినేష్, శశి, యాకేష్, హరి, నర్సి, క్రీడాకారులు బాల, చోటు, కౌశిక్, స్థానిక నాయకులు మాలోత కోటి, రాంబాబు, వీరన్న, సాధుశంకర్, వీరస్వామి, దాబా శంకర్, నవభారత్ ఆనంద్ పాల్గొన్నారు.

ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికైన రాము

పాల్వంచ, ఫిబ్రవరి 18: పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీలేదని నిరూపించారు పాల్వంచలోని నెహ్రూనగర్ కాలనీకి చెందిన గడ్డం రాము. లక్ష్మీదేవిపల్లి మండలం ఎంపీపీ చింతవర్రె పాఠశాలలో ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాము ప్రస్తుతం ఎంపీయూపీఎస్ ఎర్రగుంట పాల్వంచలో డిప్యుటేషన్ విభాగంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఇటీవల తెలంగాణ గురుకుల బోర్డు మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో ఒకేసారి రెండు ఉద్యోగులు(డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ లెక్చరర్ ఇన్ ఫిజికల్ డైరెక్టర్) సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఆదివారం రాముని డీఈవో వెంకటేశ్వరచారి, ఎంఈవో జుంకీలాల్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీవీ, బి.రవి, మైలారం హెచ్‌ఎం రాజమొగిలి, కృష్ణ అభినందించారు.

నియామక పత్రం అందుకుంటున్న రాము

'చెత్తను తొలగించండి సారూ'

చెత్త పేరుకుపోవడంతో నిలిచిన మురుగు

రామవరం, ఫిబ్రవరి 18 : మున్సిపాలిటీ పరిధిలోని గోధుమవాగు చప్టాపై పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పలు కాలనీల వాసులు కోరుతున్నారు. నెలల తరబడి చెత్త ఉండడంతో నీళ్లు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారి దుర్గంధం వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోధుమవాగు చప్టాలోని పైపుల్లో చెత్త పేరుకొని ఎస్‌సీబీ నగర్, నందాతండా, బర్మాక్యాంప్, చుంచుపల్లి, విద్యానగర్ కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

సింగరేణి మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

మాట్లాడుతున్న నజీర్ అహ్మద్

టేకులపల్లి, ఫిబ్రవరి 18 : సింగరేణి సంస్థ పరిరక్షణ మనుగడ కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పనిచేస్తుందని ఎండీ నజీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం కోయగూడెం ఉపరితల గని పిట్ సమావేశంలో నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. నూతన భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని, బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై ఒత్తిడి తెస్తామని, రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకారించాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోత్ కృష్ణ, గడ్డం అనంత శ్రీనివాస్, కాలే పుల్లయ్య, మహ్మద్ షబ్బీర్, సామల శ్రీనివాస్, రామకృష్ణాచారి పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రదానం

బెల్టులను అందజేస్తున్న కాశీహుస్సేన్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 : జిల్లా కుంగ్‌ఫూ, కరాటే అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం గ్రేడింగ్ ప్రమోషన్ టెస్టు నిర్వహించారు. అకాడమీ చీఫ్ కోచ్ నిహారిక ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియంలో కార్యక్రమం జరిగింది. పదిమంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందించారు. మాజీ అంతర్జాతీయ క్రీడాకారులు కాశీహుస్సేన్, తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనిగాల మొగిలి, సీనియర్ మాస్టర్ ఆదినారాయణ, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'పేట' సమస్యలు పరిష్కరించండి

అశ్వారావుపేట, ఫిబ్రవరి 18 : అశ్వారావుపేట మండలంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ఐటీడీఏ పాలక మండలి సమావేశంలో మంత్రులు, కలెక్టర్, ఐటీడీఏ పీవోలను కోరారు. ముఖ్యంగా కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిందని, మిగతా గిరిజనులకు కూడా పోడు పట్టాలు ఇవ్వాలని కోరారు. గురుకులాలకు పక్కా భవనాలు, పలు గ్రామాల్లో బ్రిడ్జిలను మంజూరు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరతను నివారించి ఖాళీలను భర్తీ చేసి 108 వాహనాన్ని కేటాయించాలని వివరించారు. వీటితోపాటు మరికొన్ని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గంజాయి పట్టివేత

ఇల్లెందు, ఫిబ్రవరి 18: ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న రూ.3లక్షల విలువైన 12 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కరుణాకర్ ఆ వివరాలు వెల్లడించారు. ఎస్సై అప్పారావు ఆధ్వర్యంలో పట్టణంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో కొత్తబస్టాండ్ వద్ద తెల్లవారు జామున ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని తనిఖీ చేశారని తెలిపారు. వారి వద్దనున్న బ్యాగుల్లో గంజాయిని గుర్తించారన్నారు. మల్కాజ్‌గిరి జిల్లా, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గణేష్‌పూజారి, సత్యం బాజిలను పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

భక్తులు పూజలు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 18: మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వినాయకపురంలోని శ్రీచిలకలగండి ముత్యాలమ్మ, నారాయణపురంలో శ్రీకట్టమైసమ్మ , గోగులపూడిలో గుబ్బలమంగమ్మ ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు.

కార్మికుల కష్టాలకు ఉద్యమాలతోనే విముక్తి

అశ్వారావుపేట, ఫిబ్రవరి 18 : నిరంతరం ఉద్యమాలతోనే కార్మికులు, కర్షకులు, శ్రామికుల కష్టాలకు విముక్తి లభిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ స్పష్టం చేశారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం 'కూలీ బంధు' అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం వేదగిరి శ్రీనివాసరావు 4వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రేపాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరకు కనకయ్య, కొక్కెరపాటి పుల్లయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, శెట్టి వినోద్, గడ్డం స్వామి, సుగుణ, చంటి, రమేశ్, రాజేశ్వరీ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అశ్వారావుపేట, ఫిబ్రవరి 18 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పంపర్ల నాగరాజు(43) అతడి స్నేహితుడు పోలిన నారాయణతో కలిసి ఈ నెల 12వ తేదీన ద్విచక్ర వాహనంపై మేడారం జాతరకు వెళ్లారు. 14వ తేదీన తిరుగు ప్రయాణంలో అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం కాలనీ గ్రామ సమీపంలో ఎదురుగా జేసీబీ అదుపు తప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగరాజును చికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. మృతుడి భార్య శకుంతల దేవి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీరాముల శ్రీను తెలిపారు.

ప్రజామరుగుదొడ్లు నిర్మించాలి

చండ్రుగొండ, ఫిబ్రవరి 18 : మండల కేంద్రమైన చండ్రుగొండలో ప్రజా మరుగుదొడ్లు, గ్రంథాలయం నిర్మించాలని అఖిలపక్షం నాయకులు, పూర్వ విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రైతువేదికలో గ్రంథాలయ నిర్మాణం, ప్రజామరుగుదొడ్ల ఏర్పాటుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ... ప్రజల అవసరాల కోసం మరుగుదొడ్లు నిర్మించాలన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 : కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 19వ తేదీ సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు అందజేయాలని సూచించారు.

నేడు కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వం మారిన తర్వాత బీఆర్‌ఎస్ కమిటీపై కాంగ్రెస్ కక్ష ధోరణి అవలంబిస్తున్నది. ఇల్లెందులో మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్‌లో చేరి ఒక్క కౌన్సిలర్ కూడా లేకుండా చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. అదే కోవలో కొత్తగూడెంలో కూడా బీఆర్‌ఎస్ చైర్మన్ కాపు సీతాలక్ష్మిపై అవిశ్వాసం కోసం గత నెలలో 22మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. 19వ తేదీ సోమవారం అవిశ్వాసం జరగాల్సి ఉంది. ఇప్పటికే ఆయా గ్రూపులు వేర్వేరుగా క్యాంపుల్లో ఉన్నారు. ఒక గ్రూప్‌కు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరి అవిశ్వాసం పెట్టడానికి సిద్ధమయ్యారు. మొత్తం 36మంది కౌన్సిలర్లలో మెజారిటీ కౌన్సిలర్లు కౌన్సిల్ మీటింగ్‌కు హాజరుకావాల్సి ఉండగా నేడు ఏ గ్రూప్ నుంచి ఎవరు ఎంతమంది హాజరవుతారనేది తేలనున్నది. మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి, ఆర్డీవో మధు సమావేశాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

'ఈడబ్ల్యూఎస్'ను ఉపయోగించుకోవాలి

రామవరం, ఫిబ్రవరి 18 : ఈ ఏడాది మే 5వ తేదీన జరగనున్న నీట్ 2024కు హాజరుకానున్న ముస్లిం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 10శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉన్నందున ముస్లిం విద్యార్థులు తమ ప్రాంతంలోని మీసేవా కేంద్రాల్లో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా ఎంబీబీఎస్, డెంటల్, ఆయుష్, బీవీఎస్సీ, ఏహెచ్ సీట్లలో రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఆర్యవైశ్య మహాసభ పట్టణ కమిటీ ఎన్నిక

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 18 : జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నిక జరిగింది. 2024, 2025 రెండు సంవత్సరాలకు గాను అధ్యక్షుడిగా దారా నగేశ్‌ను ఎన్నుకున్నారు. ఆయనకు రేపాక డి.మనోహర్ మద్దతు పలుకగా అట్టి అభ్యర్థిని మిట్టపల్లి పాండురంగారావు బలపర్చారు. కార్యక్రమంలో పల్లపోతు సాయిబాబా, రమేశ్, చారుగుండ్ల శ్రీమన్నారాయణ, కొదుమూరు సత్యనారాయణ, వందనపు రామారావు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

జూలూరుపాడు, ఫిబ్రవరి 18 : అటవీశాఖ ఆధ్వర్యంలో చేడుతున్న ప్లాంటేషన్ పనులు చేయడానికి పక్క రాష్ట్రం నుంచి వచ్చిన కూలీ అదృశ్యంకావడంతో అటవీశాఖాధికారుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఆదివారం అదృశ్యం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, దంతలమామిడి గ్రామానికి చెందిన వంతెన మహాదేవ్ ఈ నెల 10న అదే గ్రామానికి చెందిన మరికొందరితో కలిసి మండల పరిధిలోని సూరారం గ్రామ సమీపంలోని ఫారెస్ట్‌లో ప్లాంటేషన్ పనులు చేసేందుకు వచ్చారు. అదేరోజు సాయంత్రం ఎవరికీ చెప్పకుండా మహాదేవ్ వెళ్లి పోయాడు. తిరిగి ఇంటికి వెళ్లాడేమో అని కొన్ని రోజులు నిరీక్షించినా అతడి ఆచూకీ లభించలేదు. దీంతో, పోలీసులకు ప్లాంటేషన్ మేనేజర్ టీ రాజేంద్రకుమార్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీవన్‌రాజు తెలిపారు.

డిప్యూటీ సీఎం, మంత్రులకు స్వాగతం

సారపాక, ఫిబ్రవరి 19: భద్రాచలం ఐటీడీఏ పాలకమండలి సమావేశానికి హాజరయ్యేందుకు ఆదివారం వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఐటీసీ పీఎస్‌పీడీ బీపీఎల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ఘనస్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం, మంత్రులకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం కలెక్టర్లు ప్రియాంక ఆల, వీపీ గౌతమ్, ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు, ఆర్డీవో మంగీలాల్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. తహసీల్దార్ ముజాహిద్, అధికారులు పాల్గొన్నారు.

బ్రిలియంట్‌లో ఫేర్‌వెల్ వేడుకలు

సారపాక, ఫిబ్రవరి 19: సారపాకలోని బ్రిలియంట్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. విద్యాసంస్థల చైర్మన్ బీఎన్‌ఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులు రెండేళ్లలో కళాశాలలో ఎన్నో విషయాలు నేర్చుకున్నామని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, హైస్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గట్టుమల్లలో గిరిజన జాతర షురూ

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 18 : మండలంలోని గట్టుమల్ల గ్రామంలో కొలువుదీరిన సమ్మక్క- సారలమ్మ జాతర ఆదివారం ప్రారంభమైంది. మండల పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

మేడారం బస్సులు ప్రారంభం

పాల్వంచ, ఫిబ్రవచి 18 : మేడారం జాతరను పురస్కరించుకొని పాల్వంచ బస్టాండ్ నుంచి బస్సులను సామాజిక సేవా కార్యకర్త ఎడ్లపల్లి శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. మధిర డిపో మేనేజర్ శంకర్ మాట్లాడుతూ పాల్వంచ నుంచి 45 బస్సులను మేడారం జాతరకు నడుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మధిర డిపోకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 18 : మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివానం కొత్తగూడెంలో వెలుగుచూసింది. కొత్తగూడెం పట్టణంలోని మధురబస్తీకి చెందిన ఎర్ర శ్రీనివాస్(40) ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాస్ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలోనే తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీనివాస్ శనివారం అర్ధరాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.

బహుజన చైతన్య శిక్షణా తరగతులు

పాల్వంచ, ఫిబ్రవరి 18: పాల్వంచ పట్టణం సిద్ధార్థ పాఠశాలలో మూల్‌నివాసి కర్మచారి కల్యాణ్ మహాసంఘ్ వారు బహుజనులను చైతన్యపర్చేందుకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంకేకేఎం కేంద్ర కమిటీ మెంబర్ డాక్టర్ శేషగిరిరావు, బహుజన విజ్ఞాన వేదిక కన్వీనర్ శనగ వెంకటేశ్వర్లు, బహుజన ఐక్య వేదిక కన్వీనర్ బరగడి దేవదానం, నబీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 18 : మండలంలోని జానకీపురం శ్రీసత్యమ్మ తల్లి, బూర్గూడెం శ్రీముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో అమ్మవార్లకు ఆదివారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు, ధూపదీప నైవేద్యాలు, పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించింది.